గాంధారి చెప్పిన ఆత్మగాథ

– సూర్యశ్రీ –

నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డిపేటకు గాంధారి గ్రామం ఒకప్పుడు వైభవంతో వెలిగిన చిన్న రాజధాని. పూర్వం దానిపేరు దేవరపట్టణం. నిజాం ఏలుబడిలో జాగీరుదార్ల పాలనలో చివరి రోజుల్లో శేషవైభవం గడిపిన ఈ ఆనాటి పట్టణం నేడు మధ్యగ్రామమై కరిలాలలో దీనంగా కలిపిస్తుంది. ఇప్పుడిప్పుడే రాష్ట్రప్రభుత్వం శ్రద్ధ తీసుకొని రోడ్డువేయించి ఉన్నత పాఠశాల ఏర్పాటైద్యశాల ప్రాథమికారోగ్య కేంద్రం మున్నగు సౌకర్యాలు కలిగించింది. పూర్వపు ప్రజలు తమ రాజ రాణీల పట్ల గౌరవంతో వారికి దేవాలయంకట్టించారు. రాణీగాంధారి ఆత్మకథగా ఈ వ్యాసం రచించారు రచయిత.

గాంధారి బాలరాజుల విగ్రహాలు

గాంధారి నేనొక చిన్న రాజ్యాన్ని పరిపాలించిన ఇల్లాలిని. నేను పరిపాలించిన రాజ్యానికి ముఖ్యపట్టణం కూడా నాపేరులోనే వ్యవహరించింది. దేని పూర్వపు పేరు దేవరపట్టణం, ఈ రాజ్యానికి పాలకులైన మా మామగారు నరేంద్రరాజు ప్రజ భయంతోనే కాక ప్రజలను కన్నబిడ్డలలాగ చూస్తూ రాజ్యం పాలించేవారు. మా అత్తమ్మ పేరు 'కొమురంబ' ఆ మె అందాల రాశి. దైవభక్తి గలది. మా అత్తమామలకు సిరిసంపదలకు కొదువ లేదు. కానిబాలాలాలం వరకు సంతానం కలగకపోవడంచేతనోనో గుడులూగోపురాలు కట్టించి యజ్ఞయాగాదులుచేశారు అపుణ్యకార్యాలుచెప్పి మా మామయ్య స్వప్నంలో పార్వతీ పరమేశ్వరులు కనిపించి "ఓ నరేంద్రరాజా! నీ అదృష్టంలో మాత్రం సంతానం లేదు. నీవు చేసిన యజ్ఞయాగాదులు మెచ్చి నీకొక పుత్రుణ్ని ప్రసాదిస్తున్నాము. కాని ఆ బాలుడు పన్నెండు రోజులు మాత్రమే జీవించగలడు. ఒకవేళ నీవు పన్నెండేళ్ళ అమ్మాయిని తెచ్చి నీపుత్రునికి పన్నెండు రోజులలో పెళ్ళి చేస్తేనే నీ పుత్రుడు నూరేళ్లు జీవించగలడు. లేకపోతే పన్నెండు రోజులు మాత్రమే జీవించగలడు" అని చెప్పి అంతర్ధానమయ్యారట. రెండవ రోజున మా అత్తమ్మ కొమురంబ పురుగు పోసుకొని తొమ్మిది గడియల్లోనే ఒక మగ బిడ్డను ప్రసవించింది.

ఈ వార్త విన్న మా దేవరపట్టణ ప్రజలు తమ రాజుకు పుత్రుడు కలిగినాడని సంతోషంతో యెన్నో సంబరాలు జరుపుకొన్నారు. మా మామయ్య మాత్రం తన పుత్రుని చూచి కన్నీరు మున్నీరుగా బాలరాజా, నీవు పన్నెండు దివసములకే నూరేళ్ళు నిండునా! రాజా పన్నెండేళ్ల బాలికను ఏకకండుకైన నీకేవరిత్తురయ్య! ఇదిఅంతకన్న ఎవ్వరూ నీకు తమ బిడ్డను ఇవ్వరు. మాకుపుట్టిన పుత్రుడు ఏదో ఆ పరమేశ్వరుడు మా కన్నీరు తుడవడానికి పిన్న ప్రసాదించినాడు. మళ్ళీ తన పాదసేవకు పిల్చుకొంటున్నాడు" అని మామయ్య యేడ్చుచుండగా యీ విషయం విన్న మా మంత్రి సాగరుడు మా మామయ్యను "ఓ రాజా నీవేల్కాబోటి చింతపడరు. ప్రజలకన్నీరు తుడ్వవలసిన ప్రభువులే కన్నీరు నింపుతే వారికి ధైర్యం చెప్పేవారెవ్వరు! ఇంత మంది కవులు గాయకులు మంత్రులు పామంతులుండి యివ్వరు మీ వ్యథను తీర్చి బాలరాజును రక్షించలేకపోయారా! రాజా, నీ పుత్రుని రక్షించే దార్శత నాది. ఏడు సముద్రములు యేకంగా యుంకినా, సూర్య చంద్రులు తమగతులు తప్పినా ముక్కోటి దేవుళ్లు ఒక్కటిగాచేరి అడ్డు వచ్చినా నా బొందిలో ప్రాణమున్నంత వరకు కృషిచేసి నాపుత్రుని చూపి మీ పుత్రుడిని చెప్పి పైకి బతికించి నీవనికందును కాపాడుతాను. మీరుమాత్రం నిశ్చింతతో రాజ్యపాలనం సాగించండి." అని ఓదార్చి తన పుత్రుని చిత్రం తీసుకొని దేశదేశాలు తిరిగి మా తండ్రి అయిన దేవదేవుడు పరిపాలించే "కైలాస్" పట్టణంచేరి తాను తెచ్చిన చిత్రం మా తండ్రికి చూపి వియ్యమంది మా పెండ్లి దేవరపట్నంలో జరుప నిశ్చయించాడు.

మా పెండ్లి దేవరపట్నంలో అతి వైభవంగా జరిగింది. మంత్రి పుత్రుడు పెండ్లి దట్టలు పెట్టుకొని బాలరాజు నెత్తుకొని పెండ్లి పీటపై కూర్చున్నాడు బాలరాజుతో నాపై తలంబ్రాలు చల్లించి ఆ పసిబాలునితో నాకి మెడ ముట్టించి నామెడలో కట్టాడు. పెళ్లి పూర్తి అైన మరుసటిదినం నా తండ్రి దేవదేవుడు మా భార్యాభర్తలను తక్కిన బంధువులను "కైలాసు" పట్టణం రావడానికి సిద్ధం కమ్మన్నాడు. కాని మా మంత్రి అయిన సాగరుడు మా సంప్రదాయంలో పదహారవ పండుగ జరిగే వరకు వధూవరులిద్దరు పెళ్లి ఇల్లు దాటి యెద్దటికి పోరాదని దానికి విరుద్ధంగా నడిస్తే వధూవరులిద్దరికీ ప్రాణాపాయమని భయపెట్టాడు. నాపై మమకారమున్న మా తల్లిదండ్రులు మీ సంప్రదాయం ప్రకారమే నడుచుకొందామని చెప్పి కైలాస్ పట్టణానికి వెళ్లిపోయారు. పదహారవ పండుగ జరిగిన రాత్రి ఒక మేనా సిద్ధం చేసి ఎక్కమన్నారు. నేను మేనాలో యెక్కి పరే మేనాలో నా భర్త, తక్కిన బంధువులు వస్తారేమోనని తలపోసి మేనా ద్వారాలు మూసుకొని నిద్రపోయాను. బోయిలు నన్ను ఘోర వనంలో దింపివెళ్లిపోయారు.

తెల్లవారిన పిదప నాకు మెలకువ వచ్చి బయటకు చూస్తే అప్పుడు సూర్యభగవానుడు తన లేతకిరణాలచే ప్రపంచాన్ని కాంతిమయం చేస్తున్నాడు. నేను మేనాదిగి బోయలకై నలుపైపులా చూచాను. ఇంతలో ఒక పసికందు యేడ్పువినవచ్చినది. ఈఘోరారణ్యంలో ఎసిపాప రోదనం యెక్కడిదని అన్ని పైపులా పరికించాను. కాని నేను కూర్చున్న మేనలోంచి 'కేవు కేవు' మనే శబ్దాలు వినబడినవి. చూడగా బాలరాజు! మేనలో నుండి బాలరాజును బయటకు తెచ్చి పరిశీలించగా అతని మెడలో ఒక కాగితం కట్టబడివుంది. దానిలో "ఓ బాలగాంధారీ! ఈ బాలుడు నీభర్త. ఇతడు పార్వతీపరమేశ్వరుల వరప్రసాద జనితుడు. ఇతనికి పన్నెండు రోజుల ప్రాయమందే ప్రాణం పోవలసి వున్నది. కాని నిన్ను పెండ్లాడినకారణమున ఇతడు చిరంజీవిగా వున్నాడు. ఇప్పుడు యీ బాలునికి తల్లివైన, అతనివైన నువ్వే. ఏడు సంవత్సరాల వరకు తిని గలడు. ఏడుసంవత్సరములనాటికి నీవు మన రాజ్యమునకు వచ్చునట్లు ఆ పరమేశ్వరుడు మనను పుట్టిస్తాడు. నీవు గంగప్రియుని ప్రార్థించుచు భయంపడలి జీవించు. జీవనలో అత్తమామ అని వుంది.

ఆ పుత్తరం చదువుతున్న నాకు హిమాలయ శిఖరం నుండి త్రోసివేసినంతటి భయం వేస్తింది. నేను చదివింది కల. నిజమా నాకు తెలియ లేదు. ఉత్తరం చదివిన నేను మ్రానులా నేలకూలి గోడుగోడున యేడ్వసాగినాను. తల్లిలేక పిల్లవాడెట్లు జీవించగలడు. ఈ పసిబాలుడు నాభర్త అంటే లోకం నవ్వదా! క్రూరమృగాల చరించే అరణ్యములలో పసివాళ్లం ఎట్లుజీవించగలము! ఓ దేవా నాకేమిటి యీపరీక్ష! నాకెందుకీ శిక్ష–అని నేను బాలరాజునెత్తుకొని విలపిస్తుండగా గంగారుద్రుడు పార్వతితో గూడి మాడువేషం ధరించి వచ్చినాడో "ఓ బాలా భయపడకు. విధి లిఖితం యెవ్వరు మరపలేరు. భగవంతుడు యే ప్రాణిని హింసించాలని తలవడు. ఆ భగవంతుని దృష్టిలో సర్వప్రాణులు సమానం. కాని ఆ ప్రాణులు పూర్వజన్మలో చేసుకున్న పాప పుణ్యాలు ఆధారంగా వారికి యీ జన్మలో కష్ట సుఖాలు కలుగుతాయి. కొన్ని సమయాలలో దేవుడు సజ్జనులను కూడా పరీక్షించును. ఆ పరీక్షలో ఉత్తీర్ణులయితే వారి కీర్తి ఆచంద్రార్కం ఉండుంది. కనుక నీవు యీ బాలుని అతి జాగ్రత్తగా పెంచితే నీకీర్తి దిగంతాలకు వ్యాపించడమే గాక నీ యత్తమామల కోర్కె తీర్చినదానవు అవుతావు. నీభర్త చిన్నవాడని యితరులను కన్నెత్తి చూడబోకు." అనిచెప్పి తర్వాత పార్వతిదేవి బాటసర్పలను తీసికొని దానిలో అమృతం నింపి బాలరాజు యేడ్చినప్పుడల్లా అతని నోటవుంచమని చెప్పి అదృశ్యమయిరి.

నేను బాలరాజు నెత్తుకొని దెబ్బనీడలో కొండ గుహల్లో కాలంగడుపుచు, యేడు సంవత్సరములు నాటికి క్రూరమృగముల దాడినుండి తప్పించుకొని ఒక చిట్టడవిలో గల పూరిగుడిసెకు చేరాను

అప్పుడు ఒక ముసలివి ఉన్నది. అది మాయలమారి. దానికి కొడుకులు ఏడుగురు గజదొంగలు. ఆ ముసలివి దాట పాములకు భోజనం పెట్టి రాత్రివేళ్లల్లోనే గాక పగటిపూట గూడా ఆ అడవిని దాటితే దొంగలు దోచుకుంటారని, క్రూరమృగాలు హాని కల్గిస్తాయని అనేవారు. ఆమె బహుశా రాత్రివేళ గుడిసెలో నికిదాచ్చి బాటసారులనుదోచుకొంటాడు

ముసలిదాని కల్లబొల్లి మాటలు విన్న నాకు అవట పుండుటకు మనసొప్పక పశ్చిమంలోవున్న పట్టణంచేరుకున్నాను. అప్పుడు సూర్యభగవానుడు తన యాత్రను పూర్తిచేసుకొని తన గూటికి చేరాడు. నేను ఆపట్టణంలోగల వాయుపుత్రుని గుడిలో ధర్మశాలలో బస చేశాను. బాలరాజు గాఢ నిద్రలో మునిగి ఉన్నాడు. క్రొత్తప్రదేశం కనుక నాకు నిద్రరాక మేల్కొనే ఉన్నాను. అర్ధరాత్రివేళ ఆముసలిదాని కొడుకులు ఏడుగురు బాటసారులమని చెప్పుకొని నేనున్న ధర్మశాలకువచ్చి "ఓ అమ్మా! మేము బాటసారులం. మాకు చలిపెడ్తోంది" ధర్మశాల తలుపు తీయమని బ్రతిమాలసాగిరి. వారి దుస్తుగుడి గమనించిన నేను 'అయ్యా మీయ మగవారు నేను మగువను మీరు పట్టణమునకు పోయి దొరింటిలో పైన బసచేయండి. నేను మాత్రం తెల్లవారేవరకు తలుపు తీయనని గట్టిగా చెప్పినాను. అది విన్న దొంగలు" సరే మేము పట్టణంలోనికి పోవుచున్నామని అని దొంగ మాటలు చెప్పి ధర్మశాల వెనుక నక్కివున్నారు. వారు వెనుక భాగంలో నక్కియున్న సంగతి గమనించక నేను పేకుపడాము ననే లేని బాలరాజును ధర్మశాలయందే పరుండబెట్టి నా అశరణముంచియు అటనే పుంచిపోయాను. నేను నడికి పోవడం ఎరిగట్టి దొంగలు ఆదే సమయమని ధర్మశాలలోనికి ప్రవేశించి మా అశరణములు నాడెముడు బోచుకొని నాభర్తయగు బాలరాజును ముక్కచుక్కలుగా చేసి పోనం బండెక్కి పారిపోయారు. నేను నదీ స్నానం ముగించుకొని పలువలు ధరించి ధర్మశాలకుచేరి అటటి ఘోరం చూచి నన్నునేనే నమ్మలేక పోయాను. నాకన్నుల ముందే నాకు తెలియకుండగానే కన్నీరు కారుట ప్రారంభించింది. నాటకళ్ళం తా భయంతో కలంచింది. నాకు యేమీ చేయుడానికి తోచలేదు. నేను యిన్నాళ్ళ నుండి కంటికి రెప్పవలె కాపాడుకున్న నాచిన్న బాలరాజు నా నొసటి కుంకుమను నేలతో గంగలో కలిసిపోయేనని కన్నీరు కార్చుతూ కోపాన "నా బాలరాజును చంపినవారు చలిపిడుగులు ఎడి చనిపోయి" యని శాపం పెట్టాను. ఆ శాపప్రభావంవల్ల చలిపిడుగులు ఎడి వారి బండి, వారు "దొంగబ్బిలో" (దొంగలతో) బిగలడి చనిపోయారు. వారు చనిపోయిన ప్రదేశాన్ని ప్రస్తుతం 'దొంగబ్బి' యని అంటున్నారు. వారు బండికి కట్టుకొని వచ్చిన బోతులు నాపట్టణమున (గాంధారి)కు పడమర వైపునుండి పారేనది అవల గట్టున ఒకటి యావలి గట్టున ఒకటి ఎడి చనిపోయాయి. చిన్న పోతు చనిపోయినచోట "చిన్న పోతంగల్" అనే గ్రామము, పెద్దపోతు పడిపోయిన చోట "పెద్ద పోతంగల్" గ్రామములుగా వెలసినవి.

వారికి కాపలు పెట్టి నాకర్తవ్యం ప్రకారం వారెంధరను. ఒక రోజు నేను పడుకొనివున్న యా ప్రదేశమున నాపై చిన్న పిలుపు వినబడగా నా భర్త చిన్నవాడని చేరే ఉద్దేశంతో నేనే చంపితిని మా అత్తమామలను నన్ను హింసించవద్దని వేడుకొన్నాను. ఆ దాతో మా లోకంలో జీవించుటకంటే పరలోకము చేరుటే మేలుగని అత్తమామలకు పూజకొన్నాను. నాలోనికి నా గారాజు స్థితికి ఆ పార్వతీపరమేశ్వరులు పార్వతితో గూడి మాడువేషంలో వచ్చి నన్ను ఓదార్చి బాలరాజు మక్కలవ్వి ఒక చోట చేర్చి నా ప్రాణాన్ని మెడలో నిలుపుమని చెప్పి అదృశ్యమైనారు. నా యిష్టంలో చిత్తశుద్ధి లేనందుకు నా భర్త నాకు దక్కకుండా ఓడిపోయారు.

అప్పుడు ఆదేవదేవుని చెప్పినట్లే చేశాను నా బాలరాజు బాల భానునివలె రేచి "అమ్మా నా కారణమైనందుకు" అల్లరి చేశాడు. నా బాలరాజును ముద్దిడుకొని 'బాలా అన్నదేమి లేదు. పట్టణములో ఎవరింటికైనా అతిగి పెట్టెదను' అని చెప్పి అతనిని ఓదార్చి, నావెంట తీసుకొని యిల్లు యిల్లు తిరిగి ఒక దాతవద్దనం చేరుకొన్నాను. ఆ భవనం స్వర్గం నందలి యింద్రుని దివ్యమైనట్లుగా నుండెను. భవనం చుట్టు ధాన్యం కొంచెం కుటులు నిలబడి యుండిరి. నేను బాలరాజును తోడ్కొని లోనికి ప్రవేశించితిని. అంతకు ముందే మా పట్టణమునందు యెవరిల్లో కైన బాటసారులగాని భిక్షుకులగాని వచ్చినా రాజభవనమునకు తీసుకొని రావలసినవని ప్రకటన చేసినారట. మమ్మల్ని చూచిన ముదుసలి యతను తొలిసారి నుండివచ్చి ఆప్యాయతతో "మీరెవ్వరు మీదేవూరు! అని ప్రశ్నించినాడు. ఆ పల్లనిపిట్టు పిన్న నేను దుఃఖంతో" అయ్యా మాదేవూరో, మాదే రాజ్యమో నాకు తెలియదు. నా పన్నెండవయట ఈ బాలునితో నాకు వివాహము చేసి అడవులలో వదలిపెట్టినారు. అతడుని మెడలో యీ ఉత్తరం కట్టివుంది. అని ఉత్తరం ఆముసలి వ్యక్తికి అందించాడు

'బాలరాజును నింహాసనము పైనుంచి నేనే రాజ్యకార్యములన్ని చేపట్టినాను. కదన రంగంలో శత్రువుల నేమరించగలరని దుజబుచేసి నారాజ్య ప్రజలను కన్నబిడ్డల వలె పాలించినాను. నేనుపరిపాలించిన పట్టణం కావున నాటి నుండి 'దేవర పట్టణము'కు గాంధారి అను పేరు వచ్చింది.

గాంధారి జలకాలాడిన నది

ఈ వారం గోచారిలం

1–7–77 నుండి 23–7–77 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఎ., ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, 1–9–1113/20, ధియానందనగర్, విద్యానగర్, హైదరాబాద్–44.

మేషం
(అశ్విని, భరణి కృత్తిక 1. లేక ఏప్రిల్ 15– మే 14 మధ్య పుట్టినవారికి)

మీరివారంలో ఏముఖ్యమైన కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని గురు, శుక్ర వారాలలో నిర్వహించే ప్రయత్నం చేయడం మంచిది. మిగతా దినాలు మీకు అంతగా అనుకూలించకపోవచ్చు. ఈ వారమంతా మీరు క్రమంగా పనిచేయవలసియే ఉంటుంది. విశ్రాంతి తక్కువ కావడంవల్ల ఆరోగ్యంలో లోపం కలిగే సూచనలున్నాయి. ఆర్థిక పరిస్థితి సామాన్యమైన స్థితిని మాత్రమే అందజేయగల్గుతుంది.

వృషభం
(కృత్తిక 2, 3, 4 రోహిణి మృగశిర 1, 2 లేక మే 15– జూన్ 14 మధ్య పుట్టిన వారికి)

ఆది సోమవారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగల్గుతాయి. ఈ విషయంలో మీకు ఉన్నత స్థాయిగల మిత్రుల సహాయ సహకారాలు తప్పక లభిస్తాయి. వృత్తి వ్యాపారాలలో తాత్కాలికమైన అభివృద్ధి సాధించు అవకాశాలు కానవస్తాయి. ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారుల వలన విశ్వాసం పొందగల్గుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు అవుతుంది.

మిథునం
(మృగశిర 3, 4 ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 లేక జూన్ 15– జూలై 14 మధ్య పుట్టిన వారికి)

ఏవిషయంలోనూ మీరు తొందరపడి నిర్ణయాలు తీసుకొనడం మంచిదికాదు. మీకు ఇంతవరకూ మిత్రులుగా ఉన్నవారు మీ ప్రయత్నాలకు అడ్డంకాలు కలిగించే సూచనలున్నాయి. మీకు ఇతరుల నుండి రావలసిన డబ్బు సకాలంలో అందకపోవడం వల్ల కొన్ని ముఖ్య వ్యవహారాలను వాయిదా వేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు. ప్రస్తుతంలో ఎవ్వరినీ పోయించైనా అధారపడి ప్రయోజనం ఉండదు.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష లేక జూలై 15 ఆగస్టు 14 మధ్య పుట్టిన వారికి).

ఈవారం పరిస్థితులు గతవారంకన్న ఏకొంతయినా మెరుగుగానే ఉంటాయని ఆశించవచ్చు. అయితే కార్యభారం పెరగడంవల్ల శ్రమ మాత్రం తప్పదు. ఈ వారమంతా నిదానితికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల ఎప్పటి కప్పుడు డబ్బుకోసం చెయిచాచుకొనవలసిన అవసరం ఏర్పడవచ్చు. ఆరోగ్యం జాగ్రత్త.

సింహం
(మఘ, పుబ్బ, ఉత్తర 1 లేక ఆగస్టు 15–సెప్టెంబర్ 14 మధ్య పుట్టినవారికి)

ధీర ప్రయత్నాలు ఇప్పట్లో అనుకూల ఫలితాలనీయజాలవు. మంగళ బుధవారాల్లో మీరు తలపెట్టుకున్న పనులు కొన్ని మాత్రం విజయవంతం కాగలవీలున్నది. ఉద్యోగాలలోఉన్నవారు పైఅధికారుల వల్ల మాటరాకుండా చూచుకొనడానికై శ్రమించి పనిచేయవలసియుంటుంది. ఆర్థికపరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే ఇస్తుంది. పిల్లల ఆరోగ్యంలో అందు జాగ్రత్తలు అవసరం.

కన్య
(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1, 2 లేక సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్య పుట్టిన వారికి)

తలపెట్టుకున్న పనులన్నీ నిరాఘాటంగా పూర్తికావడం మీకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందజేస్తుంది. అన్ని విషయాలకూ పెద్దల సహాయం లభిస్తూ ఉండడం వల్ల కార్యక్రమాలన్నీ సులభతరంగా పూర్తి కావడమేకాక పెద్దల మన్ననకుకూడా పాత్రులు కాగలుగుతారు. రాజకీయనాయకులు తమ ప్రతిష్ఠను పెంచుకొని అధికారయుతమైన పదవులలో నియోగింపబడే వీలున్నది.

తుల
(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, లేక అక్టోబర్ 15–నవంబర్ 14 మధ్య పుట్టినవారికి)

పనులన్నీ వెంటనే సఫలం కావేమని ఆందోళన చెందడం అనవసరం. మీ శ్రమకు తగిన ఫలితం కొద్ది ఆలస్యంగానైనా తప్పక లభిస్తుంది. ఇరవ గురువారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం కాగల్గుతాయి. ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

వృశ్చికం
(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ లేక నవంబరు 15–డిసెంబరు 14 మధ్య పుట్టిన వారికి)

ఖర్చులు చాలా హెచ్చుగానే ఉంటాయి. కాని అవసరమైనప్పుడు డబ్బు ఏదోరీతిగా సకాలంలో చేతికి అందుతూ ఉండడంవల్ల పెద్ద ఇబ్బంది లేకుండా అన్ని రంగాలలోనూ ముందుకు సాగగల్గుతారు. ప్రస్తుతంలో ఏ ఏని నులువుగా పూర్తికాకపోవచ్చు పరిస్థితి తనిగమనించి పట్టుదలతో వ్యవహరించడం చాలా ముఖ్యం ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారుల మెప్పును పొందగల్గుతారు.

ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 లేక డిసెంబరు 15– జనవరి 13మధ్య పుట్టినవారికి)

ఏ పని తలపెట్టుకున్నా దానికి ఏవో ప్రతిబంధకాలే ఏర్పడుతూ ఉండడం మీకు కొంత ఆందోళన కలిగిస్తుంది. ప్రతి విషయంలోనూ శ్రమ వృథా అయిపోతున్నట్లు అనిపిస్తుంది. కాని చివరికి ఏకొంతైనా సత్ఫలితం పొందగల్గుతారని చెప్పే వీలున్నది. మీ కార్యక్రమాలలో కొన్ని మాత్రం శుక్ర శనివారాలలో విజయవంతం కాగల వీలున్నది. ఆర్థికపరిస్థితి సామాన్యం.

మకరం
(ఉత్తరాషాఢ, 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2, లేక జనవరి 14 ఫిబ్రవరి 14 మధ్య పుట్టిన వారికి)

ఈ వారంలో మీరు ప్రత్యేకించి సాధించేదేమీ లేకపోవచ్చు. ఒకవేళ ఏదైనా సాధించామని అనుకున్నా దాని కోసం పడిన శ్రమ చాలా హెచ్చుగా ఉండడం గమనిస్తారు. అది సోమ వారాలలో మాత్రం పనిచేతికి కొంత డబ్బు అందుతుంది. కాని తర్వాత ఖర్చులు చాలా హెచ్చి పోవడంవల్ల మీరు కొంత ఇబ్బందిని ఎదుర్కొనవలసి ఉండవచ్చు. శనివారం నాడు శుభవార్త లేదైనా అందేవీలున్నది.

కుంభం
(ధనిష్ఠ 3, 4, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 లేక ఫిబ్రవరి 15, మార్చి 14 మధ్య పుట్టినవారికి)

సోమ మంగళ వారాల్లో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగల్గుతాయి. సాహిత్య కళా రంగాలలో మీ ప్రతిభకు రాణింపు లభిస్తుంది. ఉన్నతస్థాయిగల వ్యక్తులనుండి మెప్పుపొందే అవకాశాలున్నాయి. ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా సంతృప్తి నీయగలదనే ఉంటుంది. కాని ఖర్చులు పెరగడం కొంత చికాకు కలిగించవచ్చు.

మీనం
(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి లేక మార్చి 15 ఏప్రిల్ 14 మధ్య పుట్టినవారికి)

ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని చాకచక్యంతో, సమయస్ఫూర్తితో పరిష్కరించి వెయగల్గుతారు. ఇరవ గురువారాలు మీకు ఈ విషయంలో అన్నివిధాలా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేస్తాయి. ఉద్యోగాలలో ఉన్నవారు క్రమంగా పనిచేసి పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. ప్రయాణాలు కొంత శ్రమ కలిగించినా మంచి ఫలితాలనుఇస్తాయని చెప్పవచ్చు

తీర్థ వ్యాధులను ఓడ్చును సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము నిస్సత్తువ, అసహజలక్షణములు (అసంతృప్తి, శుక్లస్రావము, పురుషనపుంసకత్వము, హార్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. పరిశుభ్రము (బుర్ద), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రంధ్ర.

డా॥ దేవర, ఫోన్ 551, మాచర్ల సుధీవర్క్, 2190, మూలకి సమీపం, కుత్రపు–17.